క్లుప్తంగా

నియామకం


ప్రేమలత

నిజామాబాద్‌నాగారం: నిజామాబాద్ జిల్లా బాల్కొండకు చెందిన ప్రేమలత అగర్వాల్ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా నియమించిన బాలల హక్కుల పరిరక్షణ కమిషన్‌లో సభ్యురాలిగా నియామకం అయ్యారు. ఈ మేరకు గురువారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఆమె గతంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి హయాంలో రాష్ట్ర మహిళా ఫైనాన్స్ డైరెక్టర్‌గా సేవలు అందించారు.

ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి

ఖలీల్‌వాడి: శ్రీరామనవమి ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని ఏసీపీ రాజావెంకట్‌రెడ్డి నిర్వాహకులకు సూచించారు. జిల్లా కేంద్రంలోని సీపీ కార్యాలయంలో శ్రీరామనవమి ఉత్సవాల సందర్భంగా నిర్వాహకులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. స్వామి వారి కల్యాణం సందర్భంగా ర్యాలీలు నిర్వహించే సమయంలో నిబంధనలు పాటించాలని సూచించారు. సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. పండగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా బందోబస్తు, నిఘా ఏర్పాటు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో పట్టణ సీఐ శ్రీనివాసరాజు, సీఐ శ్రీనివాస్, ఎస్సైలు హరిబాబు, గంగాధర్ పాల్గొన్నారు.

ఆలయంలో గోపూజ



నిజామాబాద్ రూరల్: నగరంలోని న్యాల్‌కల్ రోడ్డులో ఉన్న కోదండ రామాలయంలో శుక్రవారం గోకుల్ గో సేవా సమితి ఆధ్వర్యంలో గోపూజ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మోటూరి మురళి, తొడుపునూరి రామ్మోహన్, కొటికె శంకర్, అరవపల్లి బాల శేఖర్,గందె రాజశేఖర్,నల్ల నగేశ్, సీహెచ్ రవీందర్,ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

శోభాయాత్రను విజయవంతం చేయాలి


పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

నిజామాబాద్ రూరల్: హనుమాన్ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలో ఈ నెల 12న నిర్వహించే వీర హనుమాన్ విజయ శోభాయాత్రను ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని హిందూ వాహిని రాష్ట్ర కార్యదర్శి ఖమ్మం లక్ష్మణ్ అన్నారు. నగరంలోని దేవీరోడ్‌లో ఉన్న లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో శోభాయాత్ర పోస్టర్లను ఇందూరు శాఖ సభ్యులు శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సాయి ప్రసాద్, బాబు, అనిల్ కదం, బినయ్, దినేశ్ సింగ్, శ్రీకాంత్, గజానంద్, సుధాకర్, విశ్వక్, రణధీర్, సాయి, గోపి, శశాంక్, రితిక్, ప్రసాద్, శశి, రాజు, గణేశ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

8న కలెక్టరేట్ ఎదుట ధర్నా

నిజామాబాద్ సిటీ: బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ విధానాలను నిరసిస్తూ ఈనెల 8న దేశవ్యాప్త నిరసనల్లో భాగంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించే ధర్నాను విజయవంతంచేయాలని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ నాయకులు కోరారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కోటగల్లీలో నిర్వహించిన సమావేశంలో జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ మాట్లాడుతూ.. ప్రధాని మోదీ పాలనలో ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని అన్నారు. సమావేశంలో నాయకులు ఎం నరేందర్, డి రాజేశ్వర్, వెంకన్న, ముష్క సుధాకర్, సాయన్న, పి సాయన్న పాల్గొన్నారు.

విద్యారంగ అభివృద్ధికి కృషి

ఇందల్వాయి: విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. ఇందల్వాయి మండలం ఎల్లారెడ్డిపల్లెలో శుక్రవారం నిర్వహించిన ఉన్నత పాఠశాల వార్షికోత్సవానికి ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. ప్రభుత్వం విద్యారంగానికి అధిక నిధులు కేటాయిస్తోందని అన్నారు. విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసించాలని కోరారు. కార్యక్రమంలో ఎంఈవో శ్రీధర్, తహసీల్దార్ వెంకట్రావు, ఎంపీడీవో అనంతరావు, మాజీ సర్పంచులు శేఖర్, నరేశ్, ఎస్‌ఎంసీ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

నేడు ఎమ్మెల్యే పర్యటన

డిచ్‌పల్లి: మండలంలోని పలు గ్రామాల్లో రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి శనివారం పర్యటించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అమృతాపూర్ గంగాధర్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కొరట్‌పల్లి తండా, కొరట్‌పల్లి, సుద్దులం, యానంపల్లి, సాంపల్లి, సుద్దపల్లి గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేపడతారని తెలిపారు.

రెండేళ్లలో ప్రాణహిత చేవెళ్ల పూర్తి చేయిస్తా

- రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి
- పలు అభివృద్ధి పనులకు భూమిపూజ


గడ్కోల్ కప్పలవాగుపై చెక్‌డ్యాం నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి

సిరికొండ: ప్రాణహిత చేవెళ్ల ప్యాకేజీ 21, 22 పనులను రెండేళ్లలో పూర్తి చేయించి మండలానికి సాగునీరందిస్తానని ఎమ్మెల్యే భూపతిరెడ్డి పేర్కొన్నారు. సిరికొండ మండలం మెట్టుమర్రి తండా, గడ్డమీది తండా, కొండాపూర్, గోప్యా తండా, గడ్కోల్, హుస్సేన్‌నగర్, తాళ్లరామడుగు గ్రామాల్లో అంతర్గత సీసీ రోడ్లను, గడ్కోల్‌లో రూ. మూడు కోట్లతో విస్తరించిన డబుల్ రోడ్డును, రూ. 12 లక్షలతో నిర్మించిన ఆరోగ్య ఉప కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. గడ్కోల్ కప్పలవాగుపై రూ.2.46 కోట్ల తో నిర్మించనున్న చెక్‌డ్యాం, లొంక రోడ్డులో రూ. మూడు కోట్లతో నిర్మించనున్న బ్రిడ్జి పనులకు, కొండాపూర్ వడ్డెర కాలనీ నుంచి కార్నర్ తండా వరకు రూ. రెండున్నర కోట్లతో నిర్మించనున్న డబుల్ రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దివంగత వైఎస్సార్ హ యాంలో 90 శాతం పూర్తయిన మంచిప్ప ప్రాజెక్టు పనులను పూర్తి చేయకుండా గత ప్రభుత్వం రీడిజై న్ పేరిట పైపులైన్లు అంటు కాలయాపన చేసింద న్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తూ పేదలకు సంక్షేమ పథకాలను అందిస్తోందని అన్నారు. అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసిన బీసీ బిల్లుకు కేంద్రం మోకాలడ్డుతోందని విమర్శించారు. కార్యక్రమాల్లో ఏఎంసీ చైర్మన్ ము ప్ప గంగారెడ్డి, శేఖర్‌గౌడ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్కోల్ భాస్కర్ రెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు బాకా రం రవి, గొల్ల ఎర్రన్న, చందర్‌నాయక్, సొసైటీ చైర్మన్ గంగాధర్, ఏఎంసీ డైరెక్టర్లు సంపత్‌రెడ్డి, ముత్తెన్న, దేగాం సాయన్న, భానుచందర్, బాల్‌సింగ్, సంతోష్, కుందేళ్ల శ్రీనివాస్, జగన్, శ్రీధర్, సంతోష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి


ముషీర్‌నగర్‌లో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి

సిరికొండ: ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. సిరికొండ మండలం ముషీర్‌నగర్, గడ్కోల్, తాళ్లరామడుగు, హుస్సేన్‌నగర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే శుక్రవారం ప్రారంభించారు. ముషీర్‌నగర్‌లో వర్షానికి తడిచిన ధాన్యాన్ని పరిశీలించారు.

దళారులను ఆశ్రయించొద్దు

నిజామాబాద్ రూరల్: రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని గుండారం సింగిల్ విండో చైర్మన్ దాసరి శ్రీధర్ అన్నారు. రూరల్ మండలంలోని గుండారంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని గ్రామ ప్రత్యేకాధికారి, తహసీల్దార్ అనురుద్‌తో కలిసి ప్రారంభించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యాన్ని విక్రయించాలని కోరారు.

బర్ధిపూర్‌లో..

డిచ్‌పల్లి: డిచ్‌పల్లి మండలం బర్ధిపూర్, డిచ్‌పల్లి సొసైటీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహసీల్దార్ ప్రభాకర్, మండల వ్యవసాయాధికారి సుధామాధురి, సొసైటీ చైర్మన్లు రామకృష్ణ, రాంచందర్‌గౌడ్ శుక్రవారం ప్రారంభించారు.


గుండారంలో చైర్మన్ దాసరి శ్రీధర్


బర్ధిపూర్‌లో తహసీల్దార్ ప్రభాకర్

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



సుద్దపల్లిలో స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొన్న తెయూ ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు

డిచ్‌పల్లి: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని తెలంగాణ యూనివర్సిటీ ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్–4, యూనిట్–1 ప్రోగ్రాం ఆఫీసర్లు స్రవంతి, స్వప్న పేర్కొన్నారు. డిచ్‌పల్లి మండలం సుద్దపల్లిలో ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న వేసవి కాల ప్రత్యేక శిబిరంలో భాగంగా శుక్రవారం స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు.

గిరిరాజ్ కాలేజ్ ఆధ్వర్యంలో..

డిచ్‌పల్లి మండలం ధర్మారం(బి)లో శుక్రవారం జిల్లా కేంద్రంలోని గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్–3 ఆధ్వర్యంలో వేసవి ప్రత్యేక శిబిరాన్ని ప్రారంభించారు.

ఆకుల కొండూర్‌లో..

నిజామాబాద్ రూరల్: రూరల్ మండలంలోని ఆకుల కొండూరు గ్రామంలో గిరిరాజ్ కళాశాల ఎన్ఎస్ఎస్ వలంటీర్లు ఎన్‌ఎస్‌ఎస్ ప్రత్యేక శిబిరం ప్రారంభించారు.

నర్సింగ్‌పల్లి, మోపాల్‌లో..

మోపాల్: మండలంలోని నర్సింగ్‌పల్లిలో గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల జాతీయ సేవా పథకం యూనిట్–2 ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సుధాకర్ ఆధ్వర్యంలో వేసవి శిబిరాన్ని నిర్వహించారు. అలాగే ఎన్ఎస్ఎస్ యూనిట్–5 ఆధ్వర్యంలో మోపాల్‌లో వేసవి శిబిరాన్ని ఏర్పాటు చేశారు.

కొనుగోళ్లను త్వరగా చేపట్టాలి

సుభాష్‌నగర్: జిల్లాలో అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే మద్దతు ధరకు కొనుగోలు చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేశ్ కులాచారి శుక్రవారం ప్రకటనలో డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడంలో ఆలస్యం కావడంతోనే కళ్లాల్లో ఉన్న పంట అకాల వర్షానికి తడిసిందన్నారు. ప్రభుత్వం రైతు ఉత్పత్తిదారుల సంఘాలు, సొసైటీలు, డీసీఎంఎస్, ఐకేపీల ద్వారా కొనుగోలు చేయాలని ఆదేశాలిస్తే.. అధికార కాంగ్రెస్ ఎమ్మెల్యేలు సిఫార్సు చేసిన గ్రామాల్లో ఐకేపీ ద్వారా కొనుగోళ్లు చేపడుతూ మోసం చేస్తున్నారని ఆరోపించారు. అధికార యంత్రాంగం వెంటనే తీరు మార్చుకుని కొనుగోళ్లను త్వరగా చేపట్టాలని డిమాండ్‌చేశారు.

తడిసిన ధాన్యం పరిశీలన

ధర్పల్లి: మండల కేంద్రంలో కొనుగోలు కేంద్రాల వద్ద అకాల వర్షాల వల్ల తడిసిన ధాన్యాన్ని బీజేపీ కిసాన్ మోర్చ రాష్ట్ర నాయకుడు నూతల శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం పరిశీలించారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో కొనుగోలు కేంద్రాల వద్ద అకాల వర్షాల వల్ల తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. బీజేపీ మండలాధ్యక్షుడు మహిపాల్ యాదవ్, రైతులు ఉన్నారు.

లబ్ధిదారులు పనులు ప్రారంభించాలి



మోపాల్: ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు వెంటనే పనులు ప్రారంభించాలని మండల ప్రత్యేకాధికారి గోవింద్ సూచించారు. శుక్రవారం మోపాల్ మండలంలోని నర్సింగ్‌పల్లిలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు. ఆయన వెంట ఎంపీడీవో రాములు నాయక్, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్, లబ్ధిదారులు ఉన్నారు.

పీహెచ్‌సీ తనిఖీ

మండలంలోని ముదక్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మండల ప్రత్యేకాధికారి గోవింద్, ఎంపీడీవో రాములు నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. వారి వెంట డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో తుకారాం రాథోడ్, సిబ్బంది ఉన్నారు.

గురుకుల సందర్శన

డిచ్‌పల్లి: జిల్లా కేంద్రంలోని కోటగల్లి శంకర్‌భవన్ జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ట్విన్నింగ్ ప్రోగ్రాం పీఎంశ్రీ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం డిచ్‌పల్లి మండలం ధర్మారం(బి)లోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాలను సందర్శించారు. సైన్స్, కంప్యూటర్ ల్యాబ్‌లను సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం డిచ్‌పల్లి మండలం రాంపూర్ శివారులోని విశ్వ ఆగ్రోటెక్‌ను సందర్శించారు. ఉపాధ్యాయులు శైలేష్, గంగాకిషన్, గోపి, రాములు, స్వర్ణలత, విద్యార్థులు పాల్గొన్నారు.

లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి

నిజామాబాద్ రూరల్: విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకొని ఆ దిశగా పయనించాలని కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు బాగిర్తి బాగారెడ్డి అన్నారు. రూరల్ మండలంలోని మల్కాపూర్‌లో ఉన్న ప్రభుత్వ పాటశాలలో ఫేర్‌వెల్ పార్టీ నిర్వహించారు. విద్యార్థుల డ్యాన్స్‌లు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీ రామనారాయణ, నోడల్ ఆఫీసర్ అమరనాథ్, సీతాదేవి, చక్రపాణి ,శ్రీనివాస్, రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్ లక్ష్యం


కులాస్‌పూర్‌లో పాదయాత్ర చేస్తున్న శేఖర్ గౌడ్

మోపాల్: భారతదేశ రాజ్యాంగ పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను అందించే లక్ష్యంతో ముందుకెళ్తుందని టీపీసీసీ డెలిగేట్ బాడ్సి శేఖర్ గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం మోపాల్ మండలం కులాస్‌పూర్, చిన్నాపూర్, బాడ్సి గ్రామాల్లో కాంగ్రెస్ జాతీయ నాయకత్వ సూచనల మేరకు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమ పాదయాత్ర నిర్వహించారు. గ్రామాల్లో అంబేడ్కర్, మహాత్మాగాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బాడ్సి శేఖర్ గౌడ్ మాట్లాడుతూ.. మహాత్మాగాంధీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ అగ్రనాయకత్వం సోనియా గాంధీ, రాహుల్‌గాంధీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమానికి రూపకల్పన చేశారన్నారు. కార్య క్రమం ద్వారా ప్రజల్లో చైతన్యం, అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లోల్ల సాయిరెడ్డి, బాడ్సి సొసైటీ చైర్మన్ మోహన్‌రెడ్డి, చిన్నాపూర్ పోశెట్టి, దిలావర్ హుస్సేన్, ఆకుతోట సాయన్న, లక్ష్మారెడ్డి, ఈరమ్మ జగదీశ్, రవి, కార్యకర్తలు పాల్గొన్నారు.

పదోన్నతి బాధ్యతను పెంచుతుంది


మాట్లాడుతున్న హెచ్ఎం శకుంతలాదేవి

నిజామాబాద్ రూరల్: పదోన్నతులు ఉద్యోగ జీవితంలో మధుర జ్ఞాపకాలని, ఉపాధ్యాయులకు మరింత బాధ్యతను పెంచుతాయని ఉపాధ్యాయుల కోర్సు డైరెక్టర్, జడ్పీహెచ్ఎస్ గూపన్‌పల్లి హెచ్ఎం ఎ శకుంతలా దేవి అన్నారు. శుక్రవారం గూపన్‌పల్లి ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతులు పొందిన తెలుగు ఉపాధ్యాయులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఉపాధ్యాయులకు పాఠ్యపుస్తకాల తాత్వికత, బోధన వ్యూహాలు, సామర్థ్యాల సాధన, అభ్యసన ఫలితాలు, శాస్త్ర సాంకేతిక విజ్ఞానం ప్రశ్నాపత్రాలు, మూల్యాంకనం తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. విద్యార్థులు మాతృ భాషలో ధారాళంగా చదవగలగడం, అర్థం చేసుకొని రాయగలడం, తెలుగు సాహిత్య ప్రక్రియలు రూపొందించగలగడం స్వయంగా చేయాలని సూచించారు. ఈ జ్ఞానం ఇతర విషయాలు నేర్చుకోడానికి దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో ఘనపురం దేవేందర్, శ్రీనివాస్‌గౌడ్, డాక్టర్ గంట్యాల ప్రసాద్, ప్రవీణ్ శర్మ, కేసీ లింగం, అజయ్ పాల్గొన్నారు.

పదోన్నతులు కల్పించాలి

నిజామాబాద్ అర్బన్: జీహెచ్‌ఎంలకు ఉప విద్యాధికారులుగా పదోన్నతులు కల్పించాలని గెజిటెడ్ హెచ్‌ఎంలు కోరారు. నగరంలోని బోర్గాం పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఖాళీగా ఉన్న పోస్టుల్లో సీనియారిటీ ప్రకారం పదోన్నతులు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో మోహన్‌రెడ్డి, ద్రుపద కుమార్, రామకృష్ణ, వేణుగోపాల్, రాంప్రసాద్, రాజన్న, హరిచరణ్, మాధురి, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

రాంపూర్‌లో కమ్యూనిటీ డే

డిచ్‌పల్లి: మండలంలోని రాంపూర్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో అటల్ టింకరింగ్ ల్యాబ్ (ఏటీఎల్) ఆధ్వర్యంలో శుక్రవారం కమ్యూనిటీ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ రుక్మిణి ఆన్‌లైన్ ద్వారా ×ఖగోళ శాస్త్రం లో ఆసక్తికర విషయాలు₹ అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏటీఎల్ ఇంచార్జీ శ్రీనివాస్‌ఖత్రి, అందె గోవర్ధన్, రాజశేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

పసుపు బోర్డు స్టాల్‌ను సందర్శించిన కేంద్రమంత్రి



సుభాష్‌నగర్: ఢిల్లీలోని స్టార్టప్ మహాకుంభ్‌లో ఏర్పాటుచేసిన జాతీయ పసుపు బోర్డు స్టాల్‌ను కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రిని జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. బోర్డు భాగస్వామ్యం, భవిష్యత్ రోడ్ మ్యాప్, బోర్డు కార్యకలాపాల గురించి పసుపు బోర్డు కార్యదర్శి ఎన్ భవానీ శ్రీ కేంద్రమంత్రికి వివరించారు.

పూజల పేరిట పుస్తెలతాడు చోరీ

ఖలీల్‌వాడి: పూజలు చేస్తే నీకు అంతా మంచే జరుగుతుందంటూ ఓ మహిళను నమ్మించిన ఓ దుండగుడు ఆమె మెడలో ఉన్న రెండు తులాల పుస్తెల తాడును చోరీ చేసిన ఘటన జిల్లా కేంద్రంలోని రైల్వేస్టేషన్ ప్రాంతంలో చోటు చేసుకుంది. ఎస్‌హెచ్‌వో రఘుపతి శుక్రవారం తెలిపిన వివరాల ప్రకారం.. నవీపేట్ మండలం యంచ గ్రామానికి చెందిన జ్యోతి జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో పనిచేస్తోంది. గురువారం రాత్రి విధులు ముగించుకొని ఇంటికి వెళ్లేందుకు రోడ్డుపై నడుచుకుంటు వెళ్తుండగా ఓ దుండగుడు తాను పూజలు చేస్తానని నీకు అంతా మంచే జరుగుతుందంటు నమ్మించాడు. రైల్వేస్టేషన్ పరిసర ప్రాంతానికి తీసుకెళ్లి మెడలో ఉన్న పుస్తెలతాడును కింద పెట్టమని చెప్పి అరటి పండ్ల కోసం పంపించాడు. ఈ క్రమంలో పుస్తెలతాడుతో మాయమయ్యాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ఇందూరు పసుపునకు జియో ట్యాగింగ్ ఇవ్వాలి


పాట్కూరి తిరుపతిరెడ్డి

సుభాష్‌నగర్: అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి ఇందూరు పసుపునకు కూడా జియో ట్యాగింగ్ భౌగోళిక గుర్తింపు తీసుకురావాలని జేఎంకేపీఎం డైరెక్టర్ పాట్కూరి తిరుపతిరెడ్డి అన్నారు. వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం తిమ్మంపేట గ్రామ సరిహద్దు ప్రాంతాల్లో పండించే చపాట మిర్చికి జియో ట్యాగింగ్ భౌగోళిక గుర్తింపు రావడం చాలా సంతోషకరమైన విషయమని ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా జిల్లాలో పండే పసుపునకు కూడా అంతర్జాతీయ భౌగోళిక గుర్తింపు కోసం ఫిబ్రవరిలో ఉద్యానవన శాఖ ద్వారా దరఖాస్తు చేశామన్నారు. భౌగోళిక గుర్తింపు వస్తే ఇక్కడి పసుపు రైతులకు కూడా మంచి రోజులు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. తిమ్మంపేట్ మిరప రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో భౌగోళిక గుర్తింపు కోసం కృషి చేసిన సంఘం అధ్యక్షుడు రాజ్‌కుమార్‌రెడ్డితోపాటు ప్రతిఒక్కరికి పసుపు రైతుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

డాక్టరేట్ సాధించిన రాంప్రసాద్



తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీ బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగంలో పరిశోధక విద్యార్థి కొంగల రాంప్రసాద్ పీహెచ్‌డీ డాక్టరేట్ సాధించారు. అసోసియేట్ ప్రొఫెసర్ రాజేశ్వరి పర్యవేక్షణలో 'టాలెంట్ అక్విజిషన్స్ అండ్ టాలెంట్ మేనేజ్‌మెంట్ ఇన్ ఐటీ ఇండస్ట్రీ –ఏ సెలెక్ట్ స్టడీ' అనే అంశంపై రాంప్రసాద్ పరిశోధన జరిపి సిద్ధాంత గ్రంథం సమర్పించారు. శుక్రవారం జరిగిన బహిరంగ మౌఖిక పరీక్షకు బెంగుళూరు సిటీ యూనివర్సిటీ ప్రొఫెసర్ ముని నారాయణప్ప ఎక్స్‌టర్నల్ ఎగ్జామినర్‌గా వ్యవహరించారు.

ప్రయాణికులతో మర్యాదగా మెలగాలి



డిచ్‌పల్లి: ఆర్టీసీ బస్సుల్లో రాకపోకలు సాగించే ప్రయాణికులపై కండక్టర్, డ్రైవర్లు మర్యాదగా నడుచుకోవాలని నిజామాబాద్ రీజనల్ మేనేజర్ జ్యోత్స్న సూచించారు. శుక్రవారం నిజామాబాద్ మేనేజర్ ఆనంద్‌తో కలిసి ఆర్ఎం డిచ్‌పల్లి బస్టాండ్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రయాణికులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. వారి వెంట అసిస్టెంట్ మేనేజర్ సత్యనారాయణ, సిబ్బంది ఉన్నారు.

సంక్షిప్తం

సీపీని కలిసిన ఆర్టీసీ ఆర్ఎం



ఖలీల్‌వాడి: నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో శుక్రవార సీపీ సాయిచైతన్యను ఆర్టీసీ ఆర్ఎం జ్యోత్స్న మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసదర్భంగా సీపీకి ఆమె పూలమొక్కను అందజేశారు.

అక్రమంగా మొరం తవ్వకాలు చేపడితే చర్యలు

నిజామాబాద్ రూరల్: మండలంలోని గుండారంలో అనుమతి లేకుండా అక్రమంగా మొరాన్ని తరలిస్తే చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ అనురుద్ అన్నారు. శుక్రవారం గుండారం గ్రామ సచివాలయంలో వీడీసీ సభ్యులతో, గ్రామస్తులతో మాట్లాడారు. గుండారం గుట్ట నుంచి మొరం తీయడానికి ఎవరికి అనుమతులు ఇవ్వలేదని, ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఘనంగా గురుకుల వార్షికోత్సవం

డిచ్‌పల్లి: మండలంలోని సుద్దపల్లి తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల/కళాశాల వార్షికోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం విద్యార్థినులు నిర్వహించిన డ్యాన్స్‌లు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి పి యోహాన్, ఎంపీడీవో శ్రీనివాస్‌గౌడ్, ప్రిన్సిపాల్ నళిని, వైస్ ప్రిన్సిపాల్ స్వప్న, వనిత, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకు భవన నిర్మాణానికి ఆర్థికసాయం

మోపాల్: మండలంలోని మంచిప్ప గ్రామ కమిటీ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న బ్యాంకు భవన నిర్మాణానికి శుభ ఆవని డెవలపర్స్ మేనేజింగ్ డైరెక్టర్ చీలం వీరారెడ్డి రూ.1,11,000 నగదును శుక్రవారం ఆర్థికసాయంగా అందజేశారు. ఈ సందర్భంగా వీడీసీ ప్రతినిధులు వీరారెడ్డిని సన్మానించారు. కార్యక్రమంలో వీడీసీ అధ్యక్షుడు వెంకట్రాం నాయక్, తూర్పు రాజేశ్, నాయుడు సాయిరాం, భూపతిరెడ్డి, సుంకరి సాయిలు, వేముల ప్రవీణ్, సురేశ్, వడ్ల సాయిలు, వాణి, గ్రామస్తులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ క్రీడాకారిణులకు సన్మానం

డిచ్‌పల్లి: మండలంలోని సుద్దపల్లిలో ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల/కళాశాలకు చెందిన క్రీడాకారిణులు తైవాన్ దేశంలో ఇటీవల నిర్వహించిన ఆసియా కప్ అండర్–15 ఉమెన్ సాఫ్ట్‌బాల్ పోటీల్లో పాల్గొన్నారు. పోటీల్లో చక్కని ప్రతిభ కనబరిచి శుక్రవారం కళాశాలకు చేరుకున్నారు. అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని వచ్చిన క్రీడాకారిణులను ప్రిన్సిపాల్ నళిని ఆధ్వర్యంలో అధ్యాపకులు, విద్యార్థులు ఘన స్వాగతం పలికి సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాళ్లు వనిత, స్వప్న, ఓస జ్యోత్స్న, మౌనిక, అధ్యాపకులు పాల్గొన్నారు.

పోస్టల్ ఉద్యోగులకు..

నిజామాబాద్ రూరల్: జాగృతి సంస్థ ఆధ్వర్యంలో 39 మంది పోస్టల్ ఉద్యోగులను శుక్రవారం కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా పోస్టల్ సూపరింటెండెంట్ జనార్దన్‌రెడ్డి, మహ్మద్ ఇక్బాల్, అబ్దుల్ సమద్, శ్రీకాంత్,పద్మ, జోషి,దుర్గారెడ్డి,భూమేశ్వర్ పాల్గొన్నారు.

7 నుంచి అంబేడ్కర్ వారోత్సవాలు

నిజామాబాద్ అర్బన్: అంబేడ్కర్ జయంతిని పురస్కరించి ఈ నెల 7 నుంచి 13వ తేదీ వరకు వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ కోఆర్డినేటర్ రంజిత శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రీజినల్ సెంటర్లలోని విద్యార్థులు ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	93,600	వెండి(కిలో)	99,000
22 క్యారెట్స్	86,395		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	200
		లైవ్	140
స్కిన్‌లెస్	240	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	8	16	గాజరుగడ్డ	40	80
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	60	80
జీరకాయ	50	70	దోసకాయ	25	50
దొండకాయ	40	60	ఆలుగడ్డ	20	40
బీర్నీసుకాయ	80	120	గోబిగడ్డ	12	24
కాకరకాయ	50	90	గోబిపువ్వు	40	60
వంకాయ	12	24	బీట్‌రూట్	20	40
పాలకూర	25	50	కరివేపాకు	70	120
మెంతికూర	60	90	చామగడ్డ	50	70
కొత్తిమీర	25	50	గోరుచిక్కుడు	60	80
పుదీనా	50	80	చిక్కుడుకాయ	60	80
క్యాప్సికం	50	80			

– సుభాష్‌నగర్

సినిమాలు

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1 ఆదిత్య-369-11.00
మ్యాడ్ స్కేర్-1.30, 7.30, 10.30
స్క్రీన్-2 రాబిన్‌హుడ్-1.30, 7.30 -దీర-4.30
ఎల్‌వైఎఫ్-10.30
ఎల్-2 ఎంపురాన్(తెలుగు)-4.20, 10.30
స్క్రీన్-3 సికిందర్(హిందీ)-11.00,1.40, 4.30, 7.30, 10.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1 దర్(హిందీ)-10.40, 4.35
ఎ మైన్‌క్రాఫ్ట్ మూవీ (3డీ ఇంగ్లీష్)-2.15, 8.10, 10.30
స్క్రీన్-2 ఎ మైన్‌క్రాఫ్ట్ మూవీ(3డీ ఇంగ్లీష్)-10.55
రాబిన్‌హుడ్-1.55
మ్యాడ్ స్కేర్-4.25, 10.10
సికిందర్(హిందీ)-7.10
స్క్రీన్-3 సికిందర్(హిందీ)-10.30, 1.30, 4.30, 10.35 ఎల్‌వైఎఫ్-7.30
స్క్రీన్-4 వృషభ-11.00 -దీర-2.00
28సీ-4.50 -రాబిన్‌హుడ్-7.15
ఆదిత్య369-10.25

లలితామహల్ కోర్ట్, దేవి రాబిన్‌హుడ్
నటరాజ్ షణ్ముఖ, విజయ్ మ్యాడ్ స్కేర్